# అతనికంటే ఘనుడు

కథ



దీక్షితులు పం డగకి ఇంటికి వెళ్లివచ్చాడు. ఉద్యోగం ఒకచోట, కుటుంబం మరొ చోట. పండగ మూ డు రోజులు సినిమాలకి, షికార్లకి, చీట్లాటకి డబ్బంత ఖర్చయింది.

మర్నాడు డ్యూటీలోకి చ్చి చేరాడు.

దినసరి సాదరు ఖర్చు సం ఏభై, అరవై రూపాయలవుతుంది. దీక్షితులి మహాచికాకుగా ఉంది. మళ్లీ జీతాలు అందేవరకూ డపడం ఎలా అని ఆలోచిస్తున్న అతని బుర్రలో ఆ చన తళుక్కుమంది.

మర్నాడు పాలెం చే కున్నాడు. అక్కడ తన సబార్డినేట్ ఆఫీసుకి వె సరికి అక్కడి జూనియర్ ఆఫీసరు కన రావు కాస్త ఖంగుతిన్నాడు.

"రికార్డు ఇవ్వండి. న్స్పెక్షన్ చెయ్యాలి" అధికారి హోదాలో అడిగాడు దీక్షితులు. ఆ ధాటికి కలవరపడ్డాడు కనకారావు. తప్పదన్నట్లు రికార్డు ఇచ్చాడు.

నిజానికి ఇన్స్పెక్షన్‌కి వచ్చేముందు వారం, పదిరోజులు అడ్వాన్స్‌గా నోటీస్ ఇచ్చి రావాలి. కాని ప్రతీవాడు తినమరిగిన దొంగయితే అడగడానికి ధైర్యం ఎక్కడిది?

దీక్షితులు సాయంత్రం వరకూ ఏకబిగిన తనిఖీ చేసాడు. గొంగట్లో తింటూ వెంట్రుకల కోసం వెతుక్కోవాల్సిన పనిలేదు. కావలసినన్ని కన్నాలు కన్పించాయి రికార్డుల్లో.

పాలెం ఆఫీసు మీద వినీతి ఆరోపణలు వచ్చాయని లోకల్ న్యూస్ పేప లో కూడా వార్తలు అచ్చయ్యాయని బుకాయించి కనకారావుని చెడుగుడు ఆడించేసాడు. ఆ రాత్రి న్స్పెక్షన్ బంగళాలో దీక్షితులు రెస్టు తీసుకుంటు కనకారావు వినయంగా వచ్చి,

"సార్! కొత్త సంవత్ ం డైరీ తెచ్చాను" అని రేపరులో ప్యాక్‌చేసిన పా ప్ ఇచ్చి వెళ్లాడు. దీక్షితులు ఆత్రంగా రేపరు వి చూశాడు.

కొత్త సంవత్సరం కొ డైరీ ముద్దుగా ఉంది. అందులో కొత్త వంద రూ యి నోట్లు పది, అంతకన్నా ముద్దుగా ఉన్నాయి. పెళపెళలాడే నోట్లు చూస్తే దీక్షితులికి గొప్ప మమకారం. వెయ్యి రూపాయలు అప్పనంగా వచ్చినందుకు తన పాచిక పారింది. సన్నని నవ్వు అతని పెదాలమీద చోటుచేసుకుంది.

మర్నాడు ఉదయమే తను పనిచేస్తున్న ఆఫీసుకి చేరుకున్నాడు. పోస్టులో వచ్చిన ఆఫీసు ఉత్తరాలు, సర్క్యులర్స్ గట్రా చూసుకుంటున్నాడు దీక్షితులు.

ఫోను మోగింది. హెడ్డాఫీసు నుంచి స్టెనో మాట్లాడాడు. తన పై ఆఫీసరు ఫ్యామిలీతో ఆ వూరు రాబోతున్నట్లు, హోటల్ రూం ఏర్పాట్లు చెయ్యమని తాఖీదు వచ్చినట్లు దాని సారాంశం.

రాత్రి తొమ్మిదింటికి దిగబడ్డారు ఆఫీసరు, ఆయన సతీమణి. వాళ్ళిద్దర్నీ హోటల్‌రూంలో ఉంచి డిన్నరు విషయమై హడావిడి పడిపోతున్నాడు దీక్షితులు. కారు డ్రైవరు వచ్చి,

"దొరగారికి వళ్లు నొప్పులంటున్నారు. అవి తగ్గే మార్గం ముందు చూడండి" అన్నాడు.

నిజానికి దొరగారికన్నా అతని సారథి మాటలే కమాండింగ్‌గా ఉన్నాయి.

"సరే. వెళ్లి హాఫ్ బాటిల్ తీసుకురా!" అని రెండు కొత్త వంద రూపాయి నోట్లిచ్చాడు దీక్షితులు.

"దొరగారు స్కాచ్ తప్ప మరొకటి ముట్టరు" అన్నాడు వాడు. ఆపాటి విషయం తెలీదా అన్నట్లుంది వాడి చూపు. రెండు వేలు పెట్టి స్కాచ్ బాటిల్ తెచ్చాడు దీక్షితులు. మనస్సు కష్టంగా ఉన్నా సరిపెట్టుకున్నాడు.

ఆఫీసరు రికమండేషను లేకపోతే తన ప్రమోషను ఆగిపోతుంది. తిరిగి తన వూరు బదిలీ అయ్యే ప్రశ్నే వుండదు.

మర్నాడు వెళ్లి దొరగారి దర్శనం చేసుకున్నాడు దీక్షితులు. ఆ వూరిలో అమ్మవారు చాలా మహిమ గలిగిన దేవతంట. అమ్మవారిని దర్శించుకోడానికి దొరసానిగారికి మనసు పుట్టిందట. అందుకే ఈ హఠాత్ ప్రయాణం.

దీక్షితులు పేట్రేగిపోయాడు. అమ్మవారి మహిమ గురించి, భక్తకోటి గురించి రికార్డు వేసి, అటువంటి అతి ఉత్తమ ఆలోచన వచ్చినందుకు దొరసానిగారిని అభినందించాడు.

దొరగారు మాత్రం రానన్నారు. తను వెళ్లి దీక్షితుల ఆఫీసు ఇన్స్పెక్షన్ చేసి వస్తానన్నాడు. నిజానికి రాత్రి మిగిలిపోయిన స్కాచ్ శేషం ఖతం చెయ్యాలి. శత్రుశేషం, ఋణశేషం, అగ్నిశేషం గట్రా, గట్రా ఉంచుకోకూడదని దొరగారి ప్రగాఢ విశ్వాసం.

దార్లో పట్టుచీర కొనిపించింది మేడమ్. అది అమ్మవారికి చూపిస్తానని మొక్కుకుందట. ప్రసాదం కింద కేజీ జీడిపప్పుకొనిపించి థ్యాంక్స్ చెప్పింది. పర్సు హోటల్ రూంలో మరిచిపోయినందుకు నొచ్చుకుంది. హోటల్‌కి తిరిగి వచ్చిన వెంటనే మొత్తం డబ్బు పైసలతోపాటు ఇచ్చేస్తానంది.

దీక్షితులు వెర్రినవ్వు ఒకటి నవ్వి ఫరవాలేదన్నాడు.

మర్నాడు బాస్ వెళ్ళిన తర్వాత లెక్కలు చూసుకున్నాడు దీక్షితులు. డ్రైవరుకి ఇచ్చిన బేటా, కారుకి కొట్టించిన పెట్రోలు వెరశి ఐదువేలు పైచిలుకయింది. తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నే వాడుంటాడన్న సామెత గుర్తొచ్చింది దీక్షితులికి. ఇక ముందు ఇలాంటి ప్రయోగాలు చెయ్యకూడదు, ప్రయోగాలకు లొంగకూడదని స్థిరంగా ఓ నిర్ణయానికొచ్చాడు దీక్షితులు. ఈ వ్యవస్థలో అది కష్టమే అయినా తనతోనే ఎందుకు ప్రారంభం కాకూడదు? అనుకున్నాడు.

**-ఆనంద్‌రావ్ పట్నాయక్**